ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3. ఆం.ప్ర.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

1974 జనవరి 1 నుంచి

క్యాజువల్ 240 సెం.మీ. వరకు సెం.మీ.	1	1-40
కంట్రాక్టు 250 సెం.మీ.	12 నెలలకు	2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5-50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ.		1-40
ప్యాషల్స్ క్యాజువల్		33-00
కంట్రాక్టు 120 ప్యాసల్స్	12 నెలలు	27-50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు :— అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి: 16 సంచిక 295 * సికింద్రాబాద్ 28-7-1976 బుధవారం * 6 పేజీలు 25 పైసలు

జీడిమట్ల పారిశ్రామికాభివృద్ధి వాడకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శనివారం ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

ప్రభుత్వ సిబ్బంది ట్రిబ్యునల్ పని త్వరలో ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

ప్రభుత్వోద్యోగుల సమస్యల పరిష్కారానికై అరుదూరాల పరకం క్రింద ఏర్పాటుచేసిన ప్రభుత్వ సిబ్బంది ట్రిబ్యునలి త్వరలోనే తన పనిని ప్రారంభించగలదని ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు నేడు రాష్ట్ర విధానసభలో ప్రకటించారు.

ఈ ట్రిబ్యునల్ నియామకానికై గత ఏడాది మే నెలలో రాష్ట్రపతి ఉత్తర్వు వెలువడినది. ఈనెల 6వ తేదీనుండి ఈ ఉత్తర్వు అమలులోకి వచ్చినదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గుజరాత్ హైకోర్టుకు చెందిన న్యాయమూర్తి శ్రీ సి. వి. రాజే ట్రిబ్యునల్ చైర్మన్‌గా, రక్షణశాఖ మాజీ కార్యదర్శి శ్రీ గోవింద నారాయణ, కేంద్ర ఆరోగ్య శాఖ మాజీఅదనపు కార్యదర్శి శ్రీ కిక్తార్ సింగ్ సభ్యులుగా నియమితులైనారు.

న్యాయమూర్తి శ్రీ రాజే ఈనెల 21న తన పదవీబాధ్యతలు స్వీకరించారు. మిగతా సభ్యులు కూడా త్వరలోనే బాధ్యతలు స్వీకరించగలరని శ్రీ వెంగళరావు వివరించారు.

ఈ ట్రిబ్యునలి ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టులోనే పనిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సివిల్‌సిబ్బంది ఉద్యోగ పరిస్థితి విషయంలో హైకోర్టులో పహా రాష్ట్రంలోని కోర్టులన్నీ ట్రిబ్యునల్ పరిధిలోకి వస్తాయని ఆయన చెప్పారు.

గ్రామాధికారులు, కాంట్రాక్టు సిబ్బంది రాష్ట్ర వ్యవహారాలనుచూసే ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్ వంటి అఖిలభారత సర్వీస్ ఉద్యోగులు, కేంద్రప్రభుత్వం లేదా ఇతర రాష్ట్ర ప్రభుత్వాల తరపున ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసే ఉద్యోగులు పార్టుటైం ఉద్యోగులసమస్యలతో ఈ ట్రిబ్యునల్‌కు సంబంధముందదని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.

ప్రభుత్వోద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను విస్పష్టంగా ట్రిబ్యునలికు విన్నవించుకోవచ్చునని ఆయన అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె రావు ఇచ్చిన ఒకనోటీసుమీద చర్చించుకొని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పై ప్రకటనచేసారు.

పాక్‌తో మామూలు సంబంధాల ఏర్పాటే ఇండియా లక్ష్యం

చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 27

ఉపఖండంలో సుస్థిర శాంతి సాధనకై పాకిస్తాన్‌తో మామూలు సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి భారతదేశం విరాంతరం కృషిచేసుందని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చవాన్ అన్నారు.

పార్లమెంట్ సభ్యుల సంప్రతింపుల సంతతం సమావేశంలో ప్రసంగిస్తూ శాంతియుత సహజీవనంతప్ప ఇరు దేశాలకు వేరొకమార్గంలేదని ఆయనఅన్నారు.

గుజరాత్ కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీ పిలుపు

అహమదాబాద్, జూలై 27

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హితేంద్ర దేశాయ్. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ మాధవసింగ్ సోలంకిని అత్యవసరంగా ఢిల్లీకి రావలసినదిగా కాంగ్రెస్ అధిష్టానవర్గం పిలిచింది వారు రెండుమూడు రోజులలో ఢిల్లీ వెళ్ళగలరని తెలుసున్నది.

రాష్ట్రపతికి లక్నోలో స్వాగతం

లక్నో, జూలై 27

ఉత్తరప్రదేశ్‌లో రెండురోజుల పర్యటనపై నేడిక్కడకు వచ్చిన రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అహమద్‌కు హార్దిక స్వాగతం లభించినది. గవర్నర్ డాక్టర్ మర్రిచెన్నారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ తివారి ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు.

అప్పర్ ప్రైమరీ స్కూలువద్ద పాడా దుకాణాలు ఎత్తించడానికి ఉద్యమం

తెనాలి, జూలై 27 (సమాచార్)

అప్పర్ ప్రైమరీస్కూలు సమీపంలో ఉన్న పాడా దుకాణాన్ని అక్కడి నుండి తీసివేసేట్టు చేయడానికై ప్రొఫెసర్ సూర్యదేవర సుబ్బారావు కొత్త తరహా ఉద్యమం చేపట్టారు.

ఉజ్జయిని విక్రమ్ యూనివర్శిటీలో ఇంటాలజీ రీడరీగా పనిచేస్తున్న శ్రీ సుబ్బారావు ప్రస్తుతం దీర్ఘకాల సెలవుపై తన స్వగ్రామమైన తెనాలి సమీపంలోని పేరూరులో ఉన్నారు.

తన కుటుంబంలోని అరగుడు "త్రాగుడు"వల్ల దురదృష్టవంతుడైన స్వగ్రామం వచ్చి ఈ ఉద్యమం ప్రారంభించారు.

ఈ ప్రాంతంనుండి అధికారులు ఆ పాడా దుకాణాలను ఎత్తివేయించకపోతే తమపిలలను బడికి పంపించనన్నదని ఆ గ్రామంలోనివారికి ఆయన నచ్చచెప్పారు.

స్కూలులో 288 మంది విద్యార్థులు ఉన్నారు. గతవారం స్కూళ్ళ ఇనస్పెక్టర్ తనిఖీకి వచ్చినప్పుడు విద్యార్థులు మౌనకరగా తమ విరసన వెలిబుచ్చుతూ పాఠశాలను బహిష్కరించారు.

శ్రీ సుబ్బారావు పత్రికా ప్రతినిధులను ఆ గ్రామానికి తీసుకువెళ్ళి, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని చూపించారు.

వర్తమాని శ్రీమతి ఇందిరాగాంధీకి, ఈ విషయానికి సంబంధించి శ్రీ రమణరావయ్యకు ఆయన సుదీర్ఘమైన టెలిగ్రాములు పంపించారు.

బాకీల వసూలుకై సన్నకారు రైతులను వేధించే అధికారులపై చర్యకు హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

సహకారబ్యాంకులు ఇతర సంస్థల రుణాల బకాయిల వసూలు విషయంలో మధ్యతరహా సన్నకారురైతులను వేధించరాదని అధికారులను ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తోందని సహకారశాఖ మంత్రి శ్రీ ఇత్తిన్నబ్బారావు నేడు రాష్ట్ర విధానసభలో ప్రకటించారు.

గతమే నెల 25న గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్స్‌స్థానే ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ సహకారసంఘాల (ద్వితీయసవరణ) బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధముగా ప్రకటించారు.

మంత్రి సమాధానం అనంతరంమూజువాణీపోటుతో బిల్లును సభ ఆమోదించినది

ఆర్డినెన్స్ జారీ చేయడం విషయంలో అంతకుముందు శ్రీ సి.వి.కె రావు(ఇండి) తెలిపిన అభ్యంతరాన్ని సభ త్రోసిపుచ్చినది.

బకాయిల వసూలుకై రైతులను వేధించిన సంఘటనలను ప్రభుత్వదృష్టికి తెచ్చినట్లయితే సంబంధించిన వారిపై అవసర చర్యలు గైకొంటామని సహకారశాఖామంత్రి హామీ ఇచ్చారు.

బకాయిలవసూలుకై పంపుపెట్టు, ఇతర వ్యవసాయ పరికరాలను జప్తు చేయరాదంటూ అధికారులను తిరిగి ఆదేశిస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

మధ్యతరహా, సన్నకారురైతులందరినీ సహకారసంఘాలలో చేర్పించి వారికి ఆర్థిక సహాయం అందచేయాలన్నదే ప్రభుత్వ అభిమతమని శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు. విద్యులు దుర్వినియోగం చేసినవారికి ఈ సంఘాలలో ఏ మాత్రం స్థానం ఉండబోదని ఆయనస్పష్టంచేశారు

సహకారసంస్థల సిబ్బంది ఏండ్ల తరబడి ఒకేచోట ఉండడంవల్ల స్థానిక రాజకీయాలలో తలదూర్చుతున్నారని. ఈ దూరాలవికి స్వస్తి చెప్పడానికై వారిని బదిలీచేస్తామని మంత్రి ప్రకటించారు.

ఎపెక్స్ బ్యాంక్ విధానాల అమలుకు ఈబిల్లు దోహదం చేయగలదని శ్రీ సుబ్బారావు అన్నారు.

శ్రీయుతులు సి.వి.కె. రావు (ఇండి)

(మిగతా 2వ పేజీలో)

పరీక్షలనాటి నిబంధనల ప్రకారమే ప్రమోషన్లు

7వ తరగతి విద్యార్థుల రిట్‌పై హైకోర్టు తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

ఏడవతరగతి పబ్లిక్‌పరీక్షలలో ఫెయిలయిన విద్యార్థులు పెట్టుకొన్న కొన్ని రిట్‌దరఖాస్తులను రాష్ట్ర హైకోర్టు నేడు ఆమోదించింది.

ఈ రిట్‌దరఖాస్తుదారుల పరీక్ష ఫలితాలను 7వతరగతి పరీక్షలకు హాజరైనప్పుడు అమలులోఉన్న నిబంధనల ప్రకారం 10రోజులలోగా ఫలితాలను ప్రకటించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులిచ్చింది.

గత మార్చి 9వ తేదీనుండి 10వ తేదీ వరకూ జరిగిన 7వ తరగతి ప్రభుత్వ పరీక్షలలో ఫెయిలయిన కొందరు విద్యార్థులు ఈరిట్ దరఖాస్తులను దాఖలుచేశారు.

7వ తరగతి పరీక్షలు ప్రారంభమైనప్పుడు అమలులో ఉన్న నిబంధనల ప్రకారము కాకుండా, గత మార్చి 5వ తేదీన అనిబంధనలను సవరించి దానినమనుసరించి ఫలితాలను ప్రకటించిన ప్రభుత్వ చర్యకు విరసనగా ఈ రిట్ దరఖాస్తులను దాఖలు చేశారు.

పాత నిబంధనలప్రకారం కామన్ పరీక్షలో వచ్చిన మార్కులతో కాకుండా క్లాసుపరీక్షలో వచ్చిన మార్కులను లెక్కలోనికి తీసుకుని ఆ విద్యార్థినిపై తరగతి ప్రమోట్ చేయడం జరిగేది. అయితే ప్రభుత్వం సవరించిన నిబంధన ప్రకారం కామన్ పరీక్షలో వచ్చిన మార్కులేకాకుండా కామన్ పరీక్షలో 25 శాతానికి తక్కువ కాకుండామార్కులనుసంపాదించుకోవాలి.

పరీక్షలకు ముందు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తమ మార్కులను పరిశీలించినట్లయితే తాము ఉత్తీర్ణులమై ఉండేవారమని ఈ పిటిషన్‌దార్లు తమ దరఖాస్తులలో వాదించారు.

ఈ నిబంధనను సవరిస్తూ ప్రభుత్వం గైకొన్న చర్య ఉన్నత విద్యా ప్రమాణాలకు ఉద్దేశించినదని ఈ విషయంలో కోర్టులు జోక్యం కల్పించుకోనకూడదని కావి. విద్యార్థులకు పరీక్షలు జరిగేటప్పుడు లేని నిబంధనను వారిపై అనువర్తింపచేయడం న్యాయసమ్మతంకాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

నిబంధనలను సవరించే హక్కు ప్రభుత్వానికి కలదని కాని వాటిని పరీక్షలు జరిగే సమయానికికాక ముందుగానే సవరించాలని. ప్రస్తుత నిబంధనను వచ్చే సంవత్సరం నుండి అమలు జరపవచ్చునని శ్రీ మదుసూదనరావు తమ తీర్పులో పేర్కొన్నారు.

నేత సహకారసంఘాల విలీనానికి బిల్లు

హైదరాబాద్, జూలై 27

రాష్ట్రంలోని మూడు ఎపెక్స్ చేనేత సహకార సంఘాలను విలీనంచేసి ఒకే సంఘం ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన బిలును నేడు రాష్ట్ర విధానసభలో ప్రవేశపెట్టారు.

ఈనెల 6వతేదిన జారీచేసిన ఆర్డినెన్స్‌స్థానే ఈ బిల్లును మంత్రి శ్రీ కె.వి. కేశవులు ప్రవేశపెట్టారు.

వాతావరణం

హైదరాబాద్, జూలై 27

నగరంలో నేడు రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 32 డి. సెంటిగ్రేడ్ కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెంటిగ్రేడ్. వర్షపాతం 10 మిల్లి మీటర్లు గాలిలో తేమ 77 శాతం. నగరంలో రేపు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం లేక రాత్రివేళ ఒకటి రెండు జల్లులు పడవచ్చు.

తెలంగాణాలోను కోస్తా ఆంధ్రజిలాలోనూ, రాయలసీమలో అక్కడక్కడా, ఈ నెల 21 లోగా వర్షాలు పడేనూచనలున్నాయి.

ధరల పెరుగుదల ఆపకపోతే అభివృద్ధి కృషికి విఘాతం

పరిశ్రమల సలహామండలి సమావేశంలో పాయ్, సుబ్రహ్మణ్యం హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 27 (సమాచార్)

దేశంలో ఇటీవల పెరుగుతూ వచ్చిన ధరల దోరణి తగ్గుముఖం పట్టినదని, బోకు ధరల సూచి గత 17 వ తేదీనుండి తగ్గడం ప్రారంభించినదని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు

పారిశ్రామికులు, వాణిజ్య వేత్తలు క్రమశిక్షణను పాటించాలని, ధరలను స్థిరంగా ఉంచడానికై ప్రభుత్వం వహిస్తున్న బాధ్యతలో పాలుపంచుకోవాలని శ్రీ సుబ్రహ్మణ్యం నేడు పరిశ్రమల కేంద్ర సలహా మండలి సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

గత మూడు నాలుగు మాసాలుగా తీవ్రంగా తగ్గుముఖంపట్టిన ధరలుముందు ముందు కూడా ఇదేవిధంగా కొనసాగడమే గాక సురింగా తగ్గగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు.

పరిశ్రమలు, పౌరసరఫరాల మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ధరలు పెరగకుండా గట్టిగా వివారించడానికిజాగ్రత్తచర్యలు అవసరమనికేంద్ర మంత్రులిద్దరుకూడా విజ్ఞప్తిచేసారు. లేకపోయినట్లయితే గత ఏడాదికాలం నుండి మనంచేస్తున్న అభివృద్ధి కృషికి విఘాతం ఏర్పడగలదని వీరిద్దరూ హెచ్చరించారు

స్పెక్యులేషన్‌ను వ్యాప్తిచేసే శక్తులను అణచడానికి కఠినచర్యలను తీసుకొనడంలో ప్రభుత్వం వెనుకాడబోదని శ్రీ పాయ్ హెచ్చరించారు. ధరల పెరుగుదలకు బాధ్యులైనవారిని వాణిజ్య, పారిశ్రామిక మండలి బహిరంగంగా విరసించాలని శ్రీ పాయ్ అన్నారు.

దేశ ఆర్థికవ్యవస్థను మెరుగుపరచడమే అత్యావశ్యక పరిస్థితి ప్రకటనానంతరం గైకొన్నచర్యలనుపరిస్తూ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ప్రయోజనంగా తీసుకుని పారిశ్రామిక అభివృద్ధిరేటును ఈఏడాది 110 శాతానికి పెంచాలని శ్రీ పాయ్ కోరారు. గతంకన్న సరఫరాకుగల అంశాలను దృష్టిలోనికి తీసుకున్నప్పుడు ఈ లక్ష్యాన్ని సాధించడం సంభవం కాగలదని ఆయన అన్నారు.

పెరుగుతున్న ధరల దోరణిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలను తీసుకున్నప్పటికి, జాగ్రత్తచర్యలు కొనసాగడం చాలా అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో ఊహాతీతమైన మార్పును కొనితీరవడంలో ప్రభుత్వం ముఖ్యంగా పారిశ్రామికశాఖ తీసుకున్న చర్యలను పారిశ్రామికులందరూ అభినందించారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జె. ఆర్. డి టాటా ఈ సందర్భంగా మాట్లాడుతూ లైసెన్సులు, కంట్రోళ్ళ విధానాన్ని సమీక్షించడానికి స్వతంత్ర ప్రతిపత్తిగల సంఘాని నియమించాలని సూచించారు.

ఇవుళ్ళ పరిశ్రమకు దీర్ఘకాల విధానాన్ని రూపొందించాలని శ్రీ మవత్ లాలీ కోరారు

నేడు బ్రహ్మానందరెడ్డి జన్మదినం

న్యూఢిల్లీ, జూలై 27

దేవ కేంద్ర హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జన్మదినం. ఆయన 67వ ఏట ప్రవేశిస్తారు.

ఈ సందర్భంగా రేపిల్లీలో ఒక అభినందనసభ ఏర్పాటు చేస్తారు.

టెలికమ్యూనికేషన్లకు మరి 130 కోట్లు కేటాయింపు

బెంగుళూరు, జూలై 27

ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలానికి టెలికమ్యూనికేషన్ శాఖకు 130 కోట్ల రూపాయలు అదనంగా కేటాయించినట్లు కేంద్ర కమ్యూనికేషన్లశాఖామంత్రి డాక్టర్ ఎస్. డి. శర్మ నేడిక్కడ చెప్పారు. దీనితో ఈ శాఖకు ఐదవ ప్రణాళిక కేటాయింపు మొత్తం 1160 కోట్లకు పెరిగినది.

బెయిలుపై ఠాకూర్ హరిప్రసాద్ విడుదలకు హైకోర్టు ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 27

శ్రీ ఠాకూర్ వి. హరిప్రసాద్‌ను బెయిలుపై విడుదల చేయవలసినదిగా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మదుసూదనరావు ఆదేశించారు.

ప్రధాన సాక్షులను ఇదివరకే కోర్టులో విచారణ చేయడం జరిగిందిగనుక బెయిలుపై విడుదల చేయవలసినదిగా శ్రీ హరిప్రసాద్ పెట్టుకున్న దరఖాస్తుపై న్యాయమూర్తి శ్రీ మధుసూదనరావు పైవిధంగా ఆదేశించారు.

కాకతీయ, నాగార్జున విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు బిల్లుల ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

వరంగల్‌లో కాకతీయ యూనివర్శిటీ, గుంటూరులో నాగార్జున యూనివర్శిటీ ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన రెండు బిల్లులను విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేడు రాష్ట్ర విధాన సభలో ప్రవేశపెట్టారు.

స్వయం పాలనా ప్రతిపత్తిగల రెండు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలను యూనివర్శిటీలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించినదని మంత్రి వివరించారు.

బాలలమృతిపై దర్యాప్తు

కొవ్వూరు తాలూకా మలకపల్లి పైవేటు ఆనాథశరణాలయంలో ఐదు దెంట్ దానిపై దర్యాప్తు జరుపుతున్నారు. గురు పిల్లల మరణానికిగల కారణాలపై దర్యాప్తు జరుగుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు రాష్ట్ర విధాన సభలో చెప్పారు.

సి.పి.ఐ. సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణ తీర్మానంపై ఒక ప్రకటనచేస్తూ పిల్లలు పాముకాటువల్ల మరణించి ఇంతవచ్చునని అనుకొంటున్నారని విషాహారం కూడా కారణం కావచ్చునని రాసాయనిక పరీక్ష నిపేదిక ఇంకా అందలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

జిల్లాకలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ దానిపై దర్యాప్తు జరుపుతున్నారు.

రాజ్యాంగ సంస్కరణలపై ప్రతిపక్షాలతో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 27

ఒక రాష్ట్ర హైకోర్టునుండి మరొక రాష్ట్ర హైకోర్టుకు కేసులు బదిలీచేయడానికి సుప్రీంకోర్టుకు అధికారంఇస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని స్వరణ్‌సింగ్ కమిటి నేడు సిఫార్సుచేసింది.

ప్రజలలో అధికసంఖ్యాకులకు సంబంధించి, ప్రధానమైన న్యాయ మీమాంస ఉన్న, ఒకటికన్నా ఎక్కువ హైకోర్టులలో ప్రస్తావనకు వచ్చిన కేసులను సుప్రీంకోర్టు స్వయంగా విచారణ జరిపే అధికారం కూడా ఉండాలని కోర్టు సిఫార్సు చేసింది.

కమిటీ సమర్పించిన నాలుగవ తుది నివేదికలో ఈ సిఫార్సులు పొందుపరిచారు.

కట్టాల చెల్లుబాటుపై పరిశీలన, అధికారుల చర్యలపై పరిశీలన విషయంలో సుప్రీంకోర్టు అధికారాలను పరిమితం చేయాలనీ, ప్రాథమిక విధుల ప్రకరణం చేర్చాలనీ శాసన విధానాలను క్రమబద్ధం చేయాలని ఇంతకు ముందుగానే కమిటీ సిఫార్సుచేసింది,

పేదలకు ఉచిత న్యాయసహాయం, పరిశ్రమలలో కార్మిక భాగస్వామ్యం, ఈ రెండింటినీ ఆదేశిక సూత్రాలలో చేర్చాలని కమిటీ సిఫార్సుచేసింది

కుటుంబనియంత్రణను ఉమ్మడి జాబితాలో చేర్చాలని కూడా సిఫార్సు చేసింది.

మంత్రి వర్గాలపై అవిశ్వాస తీర్మానాలు అమోదించే విషయంలో ఇంతకు ముందు చేసిన సిఫార్సును కమిటీ తన సంహరించుకున్నది.

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఓమ్‌ప్రకాశ్ త్యాగి రాజ్యాంగ సంస్కరణలను గూర్చి పార్లమెంటు ఎత్తివేసే నాయకులతో చర్చలు జరుపుతారని కమిటీఅధ్యక్షులు శ్రీస్వరణ్‌సింగ్ చెప్పారు.

GWALIOR SUITING

మా అత్యధునాతన గ్వాలియర్ షోరూంను
మరింత ఆకర్షణీయముగా
మీ అందరి సౌకర్యమునకై
మా 'జూలూరి మాన్షన్'
మొదటి అంతస్తు నుండి దిగువ అంతస్తుకు
నేటి నుండి మారుస్తున్నాము
ఈ శుభ సమయములో మా అందరికీ
మా హృదయపూర్వక శుభాకాంక్షలు

జూలూరి విశ్వేశలింగం
ఎక్స్‌క్లూసివ్
జూలూరి మాన్షన్ - జనరల్ బజార్
సికింద్రాబాద్-500003
షోరూం ఫోన్ 76545

ప్రఖ్యాతిగాంచిన గ్వాలియర్ సూటింగులు - షర్టింగులు
సరికొత్త డిజైనలో మిల్లు సిఫారుచేసిన
ధరలకు దొరుకుచోటు

పంచాంగం

బుధవారం–జూలై 28

వ్యస్తి శ్రీ చాంద్రమాన నల నామసంవత్సర శ్రావణ శుక్ల విదియ రాత్రి గం. 8.46 నిం॥ల వరకు. తదుపరి తదియ ఆశ్లేష పాయంత్రం గం. 4.48 నిం॥ల వరకు తర్వాత మఘ. వర్జ్యం ఉదయం గం. 6.02ల నుండి గం. 7.35 నిం॥ల వరకు.

దినమంతయు సర్వ సాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారములు ప్రారంభించుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ నైర్మల్యలేపన్ కుశుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ విహారంగ సరలకు శుభము.

వ్యాపారరంగం :– వెండి బంగారములు స్టాకులు. షేర్లు దర హెచ్చుగా నూనేలు. నూనెగింజలు, ప్రత్తి జనవనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, జూలై 28

ఏకత్వం నడుమ భిన్నత్వం

ఆఫ్రికా, ఆసియా ఖండాలలో ఇస్లామిక్ దేశాలన్నీ కలిసి ఐక్యరాజ్య సమితిలోనూ, తదితర ప్రపంచ సంస్థలలోనూ, అలీనరాజ్య కూటమిలోనూ తాము ఒక ప్రత్యేక వర్గంగా వ్యవహరించాలని వాటి నాయకులు తాజాగా ఇంకొక్కసారి నిశ్చయించారట:– అంతర్జాతీయ రాజకీయాలలో సుడులు బోలెడుంటాయి:– వర్ధమాన రాజ్యాల బృందం అని ఒకటుంది:– అది సంఘటితమైన సభ్యుల మండలికాదు:– రాజకీయంగా, ఆర్థికంగా ఒకానొక పరిస్థితిని వర్ణించటానికి "వర్ధమాన" అంటున్నారు:– ఆ వర్ధమాన ప్రపంచంలో అంతర్భాగం ఇస్లామిక్ రాజ్యకూటం:– అవన్నీ కలిసి ఒక వర్గంగా వ్యవహరించటానికి కారణాలు చెప్పారు:– ఆ రాజ్యాలన్నీ కలిసి ఏర్పరచుకున్న సంస్థ పేరు 'ఇస్లామిక్ కాన్ఫరెన్స్':– ఐక్యరాజ్య సమితిలోనూ, తదితర సంఘాలలోనూ ఇస్లామిక్ వర్గం ఒక అంతర్భాగంగా ఉన్నప్పటికీ, అందులో మళ్ళీ తన ప్రత్యేకత కాపాడుకుంటూ, ఆయా సమస్యల పట్ల తన విధానం తెలియజేస్తూ ఉంటుంది – ఆఫ్రికా రాజ్యాల సంస్థలో కూడా వేరే పీట వేసుకుని కూర్చుంటుందట.– అనగా అన్నింటిలోనూ కలుస్తూనే, అందులో మళ్ళీ విడిగా వ్యవహరిస్తుంది:– ఈ వార్త లందించిన వ్యాఖ్యాత పేర్కొన్నట్లు, ఇస్లామిక్ రాజ్యాలన్నీ కలిసి నిర్మాణాత్మక దృక్పథంతో వ్యవహరించి తమ తమ ప్రజల శ్రేయస్సును ఇనుమడింపజేయటంకోసం ప్రయత్నిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు.– ఐతే, అదొక ఇస్లామిక్ ఉద్యమంగా రూపొందకూడదు'– ప్రపంచంలోని అత్యధిక ముస్లిమ్ దేశాలతో ఇండియాకు చక్కని ద్వైపాక్షిక సంబంధాలున్నాయి – ఐతే, మొత్తం వ్యవహారాన్ని కేవలం ఇండియా దృక్పథంతో చూడటం కుదరదు:– ఉదాహరణకు రాబోయే అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో చాలా ఇతర సంస్థలతోపాటు ఇస్లామిక్ కాన్ఫరెన్స్‌కు కూడా పరిశీలక ప్రతిపత్తి కావాలని దాని నాయకులు కోరినట్లువినికిడి:– అంతవరకూ ఎవరికీ ఆక్షేపణ ఉండరాదు.– ఐక్యరాజ్య సమితి ఆఫ్రికా రాజ్యాల సమైక్యసంస్థ, అరబ్ లీగ్ మొదలైన వాటికి ఆ ప్రతిపత్తి నిచ్చినప్పుడు ఇస్లామిక్ కాన్ఫరెన్స్‌కు కూడా నిరాక్షేపణీయంగా ఈయవచ్చును.– విషయం అదికాదు:– అలీన రాజ్యాలుగా వ్యవహరింపబడుతున్న వాటిలో సుమారు 35 ముస్లిమ్‌రాజ్యాలు:– వాటికి శిఖరాగ్ర సభలో ప్రాతినిధ్యం ఉండాలికదా:– ఏకసమయంలో ప్రతినిధులుగానూ, పరిశీలక హోదాతోనూ వ్యవహరించటం ఏ విధంగా సమర్థనీయమో తెలియదు:–

ఇస్లామిక్ కాన్ఫరెన్స్‌లో రాజ్యాలు ఏకమత్యంతో వ్యవహరించటం లేదు:– వాటిలో వాటికి చాలా తగాయిదాలున్నాయి:– కాబట్టి ఆయా సమస్యలపై ఆ రాజ్యాలన్నీ ఒకే దృక్పథాన్ని ప్రదర్శించగలగటం సాధ్యంకాదు – బహుశా, ఇజ్రేల్ విషయంలోనూ, జాతి విచక్షణ విషయంలోనూ ఏకాభిప్రాయం ప్రకటించవచ్చును.– అంతవరకూ అలీనరాజ్యాలన్నీ ఒకే అభిప్రాయంతో ఉన్నాయి:– తక్కిన అనేకానేక సమస్యలపట శిఖరాగ్ర సభలో వివాదాలురాకండా ఉండాలని అందరూ ఆశిస్తున్నారు:– ఇస్లామ్ ప్రాతిపదికగా ఒక వర్గం ప్రత్యేక పంథాన్ననుసరిస్తే, ఇప్పటికే గందరగోళంగా ఉన్న అంతర్జాతీయ రాజకీయాలు మరింత చిక్కుముడి పడతాయి:– ఐతే, ఆచరణలో ఈ ప్రయత్నం ఎంతవరకూ విజయవంతమవుతుందో వేచిచూడాలి:– ఈసందర్భంలో ఆఫ్రికా హానకు అరబ్‌కూటం వ్యవహారాలు కొంతవరకూ తోడ్పడతాయి – అరబ్బులందరిదీ ఒకేజాతి, ఒకే మతం:– అలా రెండు బలీయమైన బంధనాలున్నాయి:– ఐనప్పటికీ, లెబనాన్ అంతర్యుద్ధం దగ్గర కొచ్చేసరికి అరబ్బుల ఏకమత్యం చీటలు వేసింది:– సిరియా ప్రభుత్వం లెబనాన్‌లోకి తన సైన్యాలు పంపించి అక్కడి ముస్లిములకు వ్యతిరేకంగానూ, క్రైస్తవులకు అనుకూలంగానూ పోరాటం జరిపిస్తున్నది:– అరబ్ జాతి అనుబంధంకంటే స్వదేశ ప్రయోజనాలకు సంబంధించిన జాతీయ వాదం ప్రాముఖ్యం వహించింది:– అందువల్లనే అరబ్ లీగ్ ఆ దేశాలు లెబనాన్ అంతర్యుద్ధంలో చెలామణి కావటం లేదు – ఇవన్నీ సమకాలీన చరిత్ర నేర్పే గుణపాఠాలు:– అంతర్జాతీయ రంగం ఇప్పటికే అనేకానేక వేర్పాటు సంస్థలతో, కూటాలతో, సంఘాలతో, పాయలు పాయలుగా చీలిపోయింది'– వీటన్నిటిమధ్యా ఒక కొత్త వర్గం ఏర్పాటు కాబోతున్నదంటే, అది నేడున్న గందరగోళాన్ని ఎక్కువ చేయకండా, శాంతికీ ఇతోధిక అవగాహనకూ, దేశాలమధ్య సహకారానికీ కృషి చేసిన నాడే సలుగురి ఆమోదమూ పొందగలుగుతుంది:–

లాక్‌హీడ్ లంచాల కేసులో జపాన్ మాజీ ప్రధాని టనాకా నిర్బంధం

టోక్యో, జూలై 27 (రాయిటర్)

లాక్‌హీడ్ సంస్థ లంచాల కుంభకోణంలో విదేశీ మారకం వ్యాపార నియంత్రణ శాసనాలను ఉల్లంఘించిందనే అనుమానంపై టోక్యో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయంవారు జపాన్ మాజీ ప్రధాని టనాకాను నేడు నిర్బంధించారు.

టనాకా 1972 జూలై నుండి 1974 డిసెంబరి వరకు ప్రధానిగా ఉన్నారు. ద్రవ్య సంబంధమైన లావాదేవీల గురించి అనుమానాలు వ్యక్తం కావడంతో తన్నని పదవికి రాజీనామా ఇవ్వవలసివచ్చింది. లాక్‌హీడ్ లంచాల కుంభకోణంతో సంబంధం కలవారిని పలువురిని అరెస్టు చేశారు. కాని ఇంత ఉన్నతస్థాయి రాజకీయవాదిని అరెస్టు చేయడం ఇదే మొదటిసారి. టనాకా యాభైకోట్ల యెన్నులు అక్రమంగా తీసుకొన్నారని అనుమానిస్తున్నారు.

లాక్‌హీడ్ కంపెనీ తన విమానాల అమ్మకాలను పెంచుకోడానికి జపాన్‌లో పలువురు ఉన్నతాధికారులకు లంచాలు ఇచ్చినట్టు అమెరికన్ సెనేట్ విచారణలో కంపెనీ ఉన్నతాధికారులు ఒప్పుకున్నారు.

టనాకా ఈరోజు ఉదయమే ప్రాసిక్యూటర్ కార్యాలయానికి రావలసినదిగా సమను ఇచ్చారు. ఆయన 7.30 గంటలకు ముందే తనంతటతానే అక్కడికి వచ్చారు.

అక్కడినుండి ఆయనను టోక్యో జైలుకు తీసుకువెళ్ళారు. అనుమానితులను మామూలుగా అక్కడే ప్రశ్నిస్తారు.

ప్రాసిక్యూటర్ ఆఫీసు అధికారులు టనాకా ఇంటిని, ఆఫీసును సోదాకూడా చేస్తున్నారు.

1972లో టనాకా విదేశీ వాణిజ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు లాక్‌హీడ్ మాజీ అధ్యక్షుడు కార్ల్ కోచియాన్ ఆయనను కలుసుకున్నట్టు ఒప్పుకున్నారు. ఏదో మర్యాదకోసం ఆయన తనను కలిసిన మాట నిజమేనని తర్వాత టనాకా కూడా ధ్రువపరచారు.

అప్పుడు లాక్‌హీడ్ సంస్థ జపాన్‌కు చెందిన ఆల్‌నిప్పన్ ఎయిర్ వేస్‌కు ట్రైస్టార్ జెట్ విమానాలు అమ్మడానికియత్నిస్తున్నది. ఆ తర్వాత ఆ సంస్థ 21 విమానాలు కొన్నది.

లిబరల్ డెమోక్రటిక్ పార్టీనుండి వైదొలగుతున్నట్టు టనాకా నోటీసు పంపించారు.

మంత్రి టి.ఏ. పాయ్ హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీ సందర్శన

హైదరాబాద్, జూలై 27 (సమాచార్)

కేంద్ర పరిశ్రమలు పౌరసరఫరాల శాఖామంత్రి శ్రీ టి. ఏ. పాయ్ నిన్న ఇక్కడి హిందుస్థాన్ యంత్రపరికరాల కర్మాగారాన్ని సందర్శించారు.

కర్మాగారం పురోభివృద్ధివల్ల శ్రీ పాయ్ సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కర్మాగారం ఇటీవల కొన్ని నూతన యంత్రాలను తయారుచేసింది.

నూతనంగా రైలుబండ్లకాలు, యాక్సిల్స్ తయారుచేసే విభాగాలను నెలకొల్పేందుకు ప్రణాళిక పథకాలు రూపొందిస్తున్నారు

కర్మాగారంవారు ఇటీవల తయారు చేసిన క్రొత్తరకం బోరింగ్‌యంత్రాలకై నాల్గుకోట్ల రూపాయల ఆర్డర్లు లభించినట్లు నేడొక పత్రికా ప్రకటనలో తెలుస్తున్నది.

సీతాకల్యాణం ప్రత్యేక ప్రదర్శన

హైదరాబాదు, జూలై 27

ఆనందలక్ష్మి ఆర్ట్స్ వారి రంగుల చిత్రం "సీతాకల్యాణం" ప్రత్యేక ప్రదర్శన ఆదివారం నాడు సుదర్శన్ 70ఎం.ఎం. థియేటర్‌లో జరిగినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హాజరైనారు.

చిత్ర నిర్మాత శ్రీ పింజల జనందరావు దర్శకుడు శ్రీ జె. పి. రచయిత శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ, కవి శ్రీ సి. నారాయణరెడ్డి, నటుడుగుమ్మడి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. సీత పాత్రధారిణి జయప్రద కూడా ఈ ప్రదర్శనకు హాజరైనది. పలువురు మంత్రులు, కళాకారులు, కవులు, రచయితలు, యూనిపర్సిటీ అధ్యాపకులు పత్రికా ప్రతినిధులు కూడా హాజరైనారు.

తలిదండ్రుల కోసం తప్పిపోయిన బాలుని అన్వేషణ

విశాఖపట్నం, జూలై 27

ఎనిమిది, తొమ్మిదేళ్ళక్రితం ఢిల్లీలో తప్పిపోయిన ఒక తెలుగు బాలుని తల్లిదండ్రులకై ఆ న్వేషణ జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాడుగా భావిస్తున్న ఈ బాలునిపేరు ముకత్‌రాజ్. ఆ తని కథనంప్రకారం తప్పిపోయిన సమయంలో అతనివయసు ఎనిమిదితొమ్మిదేళ్ళు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌నుండి ఎందరుమంది స్కూలు పిల్లలతోకలిసి విహారయాత్రకై ఢిల్లీవచ్చాడు. కాని, కారణాంతరాలవల్ల తన సహ విద్యార్థుల నుండి విడిపోయి, ఢిల్లీస్టేషన్‌లో అగి ఉన్నరైలు బండిలో ఒంటరిగా నిద్రపోతూ పోలీసులకు కనిపించాడు.

ముకత్‌రాజ్‌కు గుర్తున్నంతవరకూ అతని గ్రామంపేరు 'కాల్ దిన్ రావు పురం'. ఆ గ్రామానికి రైల్వేస్టేషనుకూడా పక్కన ఒక స్టేషనూ ఉంటుంది. అలా అడివిదారి. ఆ రైల్వేస్టేషను పేరు తెలియదు. అతని తండ్రి పేరు అల్లప్ప. తల్లిపేరు కుదుమక్క. తండ్రి వృత్తి బుట్టలల్లటం. ముకత్‌రాజ్ ఒక ప్రైమరీ స్కూలులో చదువుతున్నవాడు. తెలుగు మాట్లాడగలడు. అతడు చెప్పే సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతానికి చెందినవాడనిపిస్తుంది

ముకత్‌రాజ్ ఇప్పుడు న్యూఢిల్లీ దక్షిణ పటేల్ నగర్‌లోని యువజన సంక్షేమ కేంద్రంలో నివసిస్తున్నాడు. తన తల్లిదండ్రులను కలుసుకోవటానికి చాలా ఆత్రపడుతున్నాడు.

ఈ బాలునికి సంబంధించిన వారు యువజన సంక్షేమ కేంద్రం, 9, దక్షిణ పటేల్‌నగర్, న్యూఢిల్లీ.8 అనే చిరునామాను కానీ, పత్రికల వారికి ఈసమాచారం అందజేసిన ప్రొఫెసర్ కె. వి. రమణ (సోషల్ వర్కుడిపార్టు మెంట్ హెడ్, ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరు)ను కానీ సంప్రదించవచ్చు.

క్రీడాభూమి

పాకిస్తాన్ ఆస్ట్రేలియాలమధ్య నేడు హాకీ సెమీఫైనల్

మాంట్రియల్, జూలై 27 (సమాచార్)

ఒలింపిక్ హాకీ సెమీఫైనల్స్ పోటీలు రేపు పాకిస్తాన్ ఆస్ట్రేలియా జట్ల మధ్య, హాలెండ్ న్యూజిలాండ్ జట్లమధ్య జరుగుతాయి.

పూల్ 'ఎ'లో మూడవస్థానాన్ని కూడా కోల్పోయిన భారత జట్టుకూ, నాల్గవస్థానాన్ని కోల్పోయిన పశ్చిమ జర్మనీ జట్టుకూ మధ్య 29వ తేదీన పోటీ జరుగుతుంది.

ఐరోపా ఛాంపియన్ స్పెయిన్ 'బి'లో మూడవస్థానంలోఉన్న స్పెయిన్‌కూ మలేసియాకూ మధ్యకూడా 29న పోటీ జరుగుతుంది.

* * *

భారత హాకీజట్టు అధికారులపై తీవ్రారోపణలు

చండిగడ్, జూలై 27 (సమాచార్)

ఒలింపిక్ హాకీపోటీల్లో పాల్గొన్న భారత హాకీజట్టుకూ జట్టుఅధికారులకూ మధ్య వివాదాలు తలెత్తాయని కొందరు అధికారులపై తీవ్రారోపణలుచేస్తూ జట్టు క్రీడాకారులు 16మంది పంతకాలుచేసి తనకు ఫిర్యాదు పంపారని జట్టు ఎంపిక సంఘం అధ్యక్షులు శ్రీ ప్రీతిపాల్‌సింగ్ చెప్పారు.

	స్వర్ణ	రజత	కాంస్య
తూర్పు జర్మనీ	27	17	14
సోవియట్ యూనియన్	27	26	20
అమెరికా	21	23	17
పశ్చిమ జర్మనీ	6	6	10
బల్గేరియా	5	7	6
రుమేనియా	3	5	6
జపాన్	3	4	7
పోలండ్	4	2	5
బ్రిటన్	2	3	3
జెకోస్లొవేకియా	2	2	3
హంగరీ	3	1	4
ఫిన్లాండ్	3	2	0
ఇటలీ	1	4	2
నార్వే	1	1	0
యుగోస్లావియా	1	1	0
క్యూబా	1	0	0
మెక్సికో	1	0	0
ట్రినిడాడ్, టొబాగో	1	0	0
కెనడా	0	2	6
నెదర్లాండ్స్	0	2	2
బెల్జియం	0	2	0
ఫ్రాన్స్	0	1	4
జమైకా	1	1	0
పోర్చుగల్	0	2	0
స్వీడన్	1	1	0
ఆస్ట్రేలియా	0	0	2
డెన్మార్క్	0	0	2
ఆస్ట్రియా	0	0	1
ఇరాన్	0	0	1
న్యూజిలాండ్	0	0	1

షఫీయుర్రహ్మాన్ 30న రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27

బెంగుళూరీలోని విక్టోరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శాసన సభ్యుడు శ్రీ షఫీయుర్ రహ్మాన్ అయన కుమారులు 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'లో ఈనెల 30న హైదరాబాదుకి తిరిగి వస్తున్నారు.

శ్రీ రహ్మాన్ అయన కుమారులు ఇటీవల కాదు ప్రమాదానికి గురి అయి పనందుల్ల బెంగుళూరీ ఆస్పత్రిలో చేర్పించారు.

స్మగ్లింగ్ నేరానికి మాజీ విద్యార్థి నాయకుని అరెస్టు

(ఆంధ్రభూమి పత్రికరి)

నిజామాబాద్, జూలై 27

నిజామాబాద్ తాలూకా కోస్లీ గ్రామవాసి, కాంతారావును, మహారాష్ట్రికు అక్రమంగా ధాన్యం రవాణా చేసున్నాడన్న నేరంపై మీసాక్రింద అరెస్టుచేసి నిందరాబాద్ జైలుకు పంపినారు. ఇటీవలవరకు ఆయన విద్యార్థి నాయకుడు.

కాకినాడకు నీటి సరఫరా

అసెంబ్లీలో మంత్రి హామీ

హైదరాబాద్, జూలై 27 (సమాచార్)

కాకినాడ పట్టణానికి త్రాగేనీటిని సమృద్ధిగా సరఫరా చేయడానికి సర్వే నిధాలా కృషిచేయగలమని మునిసిపల్ పాలనాశాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు రాత్రి విధానసభలో హామీ ఇచ్చారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె రావు తీర్మానంపై మంత్రి ఒక ప్రకటనచేస్తూ కాకినాడలో నీటి సరఫరా మెరుగు పరచడానికి గైకొంటున్న వివిధ చర్యలను వివరించారు.

ఈనెల 8న గోదావరి ఆనకట్టకు గండిపడడంతో సామర్లకోట కాల్వకు నీరు ఎక్కక కాకినాడకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినది.

అగ్గిపెట్టెలపై అమ్మకంపన్ను మినహాయింపు ప్రతిపాదన

ప్రభుత్వం కమిటీని వేసినట్టు పరిశ్రమల మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27

జంటనగరాలలో అగ్గిపెట్టెలు తయారుచేసే యూనిట్లు 86 ఉన్నాయి. వీటిలో 22 యూనిట్లు గత ఐదారువారాలుగా పనిచేయడంలేదు. వీటిలో 9 యూనిట్లు తమ లైసెన్సులను రద్దుచేయవలసినదిగా సెంట్రల్ ఎక్సైజు అధికారులను కోరాయి.

మూతపడిన ఈయూనిట్లను తిరిగి తెరిపించే అంశాన ప్రభుత్వానికిలేదు. వీటికి సహాయంచేస్తే వ్యవస్థ అనగా వాణిజ్యాయ పరిశ్రమలబోర్డు ఈసందర్భంగా ఏమైనా ప్రతిపాదనలు చేస్తే ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుంది.

శ్రీ పి.వి. రమణవేసిన స్వల్పవ్యవధి ప్రశ్నకు పరిశ్రమలమంత్రి శ్రీ పి. జనారెడ్డి పై సమాధానాన్ని ఇచ్చారు. ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి అగ్గిపెట్టెలు సరఫరా కాకుండా ప్రభుత్వం నిషేధించలేదని వీనిపై అమ్మకం పన్ను మినహాయింపులే ప్రతిపాదన బాగానే ఉన్నదని ఆర్థిక మంత్రి కూడా దీనిని సానుభూతితో ఆలోచించాలని అనుబంధ ప్రశ్నలకు ఇచ్చిన సమాధానంలో మంత్రి చెప్పారు.

ఇక్కడి అగ్గిపెట్టెల తయారీ యూనిట్లు ఇతర రాష్ట్రాల పోటీని తట్టుకోవడానికి వీనిపై అమ్మకం పన్ను మినహాయింపు అవసరమని అనగా ఆర్థిక పరిశ్రమల శాఖల కార్యదర్శులతో ఒక కమిటీని వేశారని ఆ కమిటీ నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం తగు చర్య తీసుకోగలదని పరిశ్రమల మంత్రి వివరించారు.

అన్నవరం దేవస్థానం అనువంశిక ధర్మకర్త

అన్నవరం దేవస్థానం అనువంశిక ధర్మకర్తను అయనపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా ప్రభుత్వం సస్పెన్షన్‌లో ఉంచినదని ఆ ఆరోపణలనుదర్యాప్తుచేసిన అనంతరం తిరిగి ఆయన్ను 1976 ఏప్రిల్ 19న తొలగిస్తూ ఉపసంహరణ చేశారని శ్రీ ఎ. శ్రీరాములు వేసిన ప్రశ్నకు దేవాదాయ శాఖమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు సమాధానం ఇచ్చారు.

సభ్యులు దర్యాప్తు నివేదికను సభ అందచేయాలని కోరగా ఆ నివేదికను అందచేసే ప్రసక్తి లేదంటూ ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. ఈ అంశాన్ని పబ్లిక్ అకౌంట్స్ కమిటీకికూడా నివేదించబోవుని హౌస్‌కమిటిని ఏర్పాటుచేసే ప్రసక్తి లేదని కూడా ముఖ్యమంత్రి తెలియచేశారు.

బత్తిన హామీ

(1వ పేజ తరువాయి)

మండపాటి నాగిరెడ్డి (సి. పి. ఐ) కె. రంగదాస్ (పి.ఎఫ్.) దీకటి పరశురామనాయుడు (ఎ.పి.పి.డి.) ఎన్. వెంకటరత్నం (పి.డి.) బదం ఎల్లారెడ్డి (సి.పి.ఐ) శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిప) కుమారి ఎం. కమల (కాం,) తర్వులో పాల్గొన్నారు.

మునిసిపాలిటీల సవరణ బిల్లు

గవర్నర్ ఆర్డినెన్సు ద్వారా జారీచేసిన ఆర్డినెన్సు స్థానే మునిసిపల్ పాలనాశాఖ మంత్రి శ్రీ చల్లాసుబ్బారాయుడు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల (బదలాయింపు) సవరణ బిల్లునుకూడా రాష్ట్రవిధానసభ నేడు ఆమోదించినది.

రాష్ట్రంలో మునిసిపాలిటీలకు ప్రదేశాలు సంపాదించుటకు అక్రమ అక్రమణల తొలగింపడానికై ప్రభుత్వానికి ఈ బిల్లుద్వారా అధికారం సంక్రమించినది.

ఆస్తిపన్ను చెల్లించనివారి స్థిరాస్తులు జప్తుచేయడానికై కూడా మునిసిపల్ కమిషనర్లకు దీనివల్ల అధికారం లభించినది.

లర్నింగ్ జారీచేయడం విషయంలో శ్రీ వి.వి.కె రావు (ఇంది) మరోసారి తెలిపిన అభ్యంతరాన్ని సభ త్రోసిపుచ్చినది.

శ్రీయుతులు పి.సత్యనారాయణ (సి.పి.ఐ) కె రంగదాస్ (పి.ఎఫ్.) విశ్వంకరరావు, వెంకటరత్నం (పి.డి.) ఎన్. లక్ష్మీనారాయణ (కాం) వి.వి.కె రావు (ఇంది) డాక్టర్ వి. శంకరరావు (కాం) బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

వ్యవసాయవిశ్వవిద్యాలయము చట్టం సవరణ బిలు

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టం సవరణ బిల్లును హౌజు అసెంబ్లీ నేడు ఆమోదించినది.

గత నెల వెలువడిన గవర్నర్ ఆర్డినెన్సుస్థానే వ్యవసాయశాఖమంత్రి శ్రీ వెంకటరావు ఈ బిల్లును ప్రవేశపెట్టారు

మూడేళ్ళ కాలపరిమితికై యూనివర్శిటీ వైస్‌చాన్సలర్‌ను నియమించడానికై ఈ బిల్లుద్వారా చాన్సలర్‌కు అవకాశం ఏర్పడినది. వైస్‌చాన్సలర్ పదవీకాలాన్ని మరోమారు సంవత్సరాలు వరకు పొడిగించే అధికారం కూడా చాన్సలర్‌కు లభించినది.

శ్రీయుతులు కె. రంగదాస్ (పి.ఎఫ్.) ఎం. నారాయణరెడ్డి (కాం) సల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (సి.డి.ఎఫ్.) విశ్వంకరరావు వెంకటరత్నం (పి.డి) శ్రీమతి జె ఈశ్వరీబాయి (రిప) బదం ఎల్లారెడ్డి (సి.పి.ఐ.) సయ్యద్ హసన్ (మజ్లిస్) బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

సహకారోద్యమ నాయకుడు అబారావు మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాదు, జూలై 27

నిజామాబాదుజిల్లాలో సహకార ఉద్యమ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థమాజీ అధ్యక్షుడు, జిల్లా సహకార బ్యాంకుమాజీ ఉపాధ్యక్షుడు, అయిలా పూడు గ్రామ సర్పంచ్ శ్రీ అబారావు దేశముఖ్ గుండెపోటువల్ల నిజామాబాదు స్వగృహంలో శుక్రవారంనాడు మృతిచెందారు. మృతదేహం అయిలాపూడు తీసుకొనిపోయి, అక్కడి అంత్యక్రియలు జరిపారు.

నగరంలో నేడు

చిరాగ్ అలి లేనులోని పరిశ్రమలశాఖ డైరెక్టర్ కార్యాలయంలో కొత్తవసానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సాయంకాలం 5 గంటలకు శంకుస్థాపన చేస్తారు. పరిశ్రమల మంత్రి శ్రీ జనారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

* * *

కాచిగూడ మున్నూరుకాపు హాస్టల్‌లో సాయంత్రం 5 గంటలకు వెనుకబడినతరగతుల ఉద్యోగుల సంఘం సంఘంవారు శ్రీ చక్రపాణిని సన్మానిస్తారు. కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య కానసభ్యులు శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య తదితరులు ప్రసంగిస్తారు.

దిగువరేగడి గ్రామంలో విషాహారం తిన్న 14 మంది గిరిజనుల మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27

ఈనెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఏడు రోజుల కాలంలో శ్రీకాకుళం జిల్లా దిగువరేగడి గ్రామంలో 14 మంది గిరిజనులు ప్రమాదవశాత్తు విషాహారం తినడంవల్ల మరణించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు రాష్ట్ర సచివాలయంలో ఈ సమాచారం తెలియచేస్తూ జూలై 14న కొత్తూరు వెద్యాధికారి లగ్రామానికి వెళ్ళారని, జీడిపండు, రాగి, జొన్నపిండితో కాచిన గంజ్రాగిన సవరులకు పొట్టనిండ్రి వాంతులు వేళ్ళాయని తెలుసుకొని తగు వైద్య సహాయం అందచేసారని ముఖ్యమంత్రి చెప్పారు.

వారి అహారంలో ప్రమాదకరాలు కలవకలిసినదే కాని ఇందులో ఎవరో చేసిన దేదీలేదని అయన అన్నారు.

మరణించినవారి కుటుంబాలకు సహాయం చేస్తామని, వారు తిన్న ఆహారాన్ని రసాయనిక పరీక్షచేయిస్తున్నారని దర్యాప్తు చేసి అవసరమైన చర్యలు గైకొంటారని ముఖ్య మంత్రి చెప్పారు.

పింగళి వెంకయ్య శత జయంతి

హైదరాబాద్, జూలై 27 (సమాచార్)

జాతీయపతాకానికి మూలమైన త్రివర్ణ పతాకాన్ని రూపొందించినవాడు ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు పింగళి వెంకయ్య శతజయంత్యుత్సవం సందర్భంగా ఆగస్టు రెండవ తేదీన విజయవాడలోని ప్రదాన తపాలా కార్యాలయంలో నివాదంముద్రలు వేస్తారు. పోస్టుమాస్టర్ జనరల్ ఈరోజు ప్రకటనలో ఈ సంగతి చెప్పారు.

పెంగళి వెంకయ్య శత జయంతి

హైదరాబాద్, జూలై 27 (సమాచార్)

జాతీయపతాకానికి మూలమైన త్రివర్ణ పతాకాన్ని రూపొందించినవాడు ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు పింగళి వెంకయ్య శతజయంత్యుత్సవం సందర్భంగా ఆగస్టు రెండవ తేదీన విజయవాడలోని ప్రధాన తపాలా కార్యాలయంలో నివాదంముద్రలు వేస్తారు. పోస్టుమాస్టర్ జనరల్ ఈరోజు ప్రకటనలో ఈ సంగతి చెప్పారు.

బస్‌ఛార్జీలు తగించాలి

ఆర్యా!

గత సంవత్సరం నవంబరు నెలనుండి పూడూరు, కొడిమ్యాల, చేప్యాల, జగ్గాజుపల్లి, వేములవాడమీదుగా ఆర్.టి.సి. బస్సు నడుస్తున్నది. పూడూరునకు చేప్యాల నాల్గు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అరవై పైసలు బస్‌ఛార్జీ వసూలు చేస్తున్నారు. పూడూరునకు ఐదున్నర కిలోమీటర్ల దూరంలో కొడిమ్యాలఉన్నది. బస్‌ఛార్జీ పదిహేడు పైసలు మాత్రమే. తక్కువ దూరానికి ఎక్కువ బస్‌ఛార్జీ వసూలుచేయడమువలన ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. వేములవాడ, చేప్యాల జగ్గాజుపల్లి పటిమరి గ్రామాలకు వెళ్ళే ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగాఉన్నది. ప్రయివేటు బస్సులవారు పూడూరునుండి కొడిమ్యాల, చేప్యాల గ్రామాలకు నలభై పైసలు తీసుకొంటారు. కనుక ఆర్.టి.సి. వారు ఈ బస్‌ఛార్జీలను పరిశీలించి వెంటనే తగ్గించాలనికోరుతున్నాము.

సి. హెచ్. రాజేశ్వరరెడ్డి
జి. రాజిరెడ్డి

చేప్యాల:

* * *

విద్యార్థుల విజ్ఞప్తి

ఆర్యా!

దొంగల ధర్మారంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం పదవతరగతిని ప్రవేశపెట్టి ఉన్నత పాఠశాలగా మార్చారు. ఒకటిమండి పదవ తరగతి వరకు పదిమంది ఉపాధ్యాయులేఉన్నారు. వారుకూడా ప్రాథమిక తరగతులకు బోధించేవారే. ఉన్నత తరగతుల విద్యార్థులకు వారు పాఠాలు బోధిస్తుంటారు. ఏమీ అర్థం కావడంలేదు. కనుక అధికారులు వెంటనే ఉన్నత తరగతులకు బోధించే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్నారు.

వి. పోచగౌడ్
ఎం. నరసింహారెడ్డి

దొంగల ధర్మారం

* * *

మంథని గ్రంథాలయం

ఆర్యా!

తాలూకా కేంద్రమైన మంథని పట్టణములో ఉన్న గ్రంథాలయంలో పాఠకులు కూర్చొని చదువుకోవాలంటే కుర్చీలు బల్లలు విరిగినవే ఉన్నాయి. పుస్తకాలు సగం చిరిగిపోయినవే ఉన్నాయి. ప్రతిరోజు దినపత్రికలు సక్రమంగా రావడం లేదు.

బర్తీకాని రిజర్వేషన్లను కాలపరిమితి లేకుండా కొనసాగించడం చెల్లదని తీర్పు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

షెడ్యూల్డు కులాలు, తెగలవారికి ఉద్యోగ నియామకాల్లో కేటాయించే రిజర్వేషన్లు భర్తీకానపుడు ఆ ఖాళీలను అట్లానే ఉంచి, ఒక కాలపరిమితి అంటూ లేకుండా, తర్వాత రిక్రూట్ మెంట్లలో అన్నటి రిజర్వేషన్లను తొలుచునంగా కేటాయిస్తూ పోవడం రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్ర హైకోర్టు నిన్న తీర్పు చెప్పింది.

నాగార్జునసాగర్ కాల్వ పనుల్ని రిక్రూట్ మెంట్ రూల్స్ ప్రకారం ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం చేసుకొన్న అప్పీలును కొట్టివేస్తూ హైకోర్టు పై విధంగా తీర్పునిచ్చింది.

సాగర్ కాలువలపై పని చేస్తున్న ఎలక్ట్రికల్ వర్క్స్ కాంట్రాక్టర్ రిక్రూట్ మెంట్ మయిన్ ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేస్తూ, మిగులు నిల్వలు ఉన్నాయని చేయాలనిపించగా ఆదేశించింది. ఆ ఖాళీలలో పీలేనంత వరకు వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యం ఇచ్చి తక్కిన వారిని రిక్రూట్ చేయాలని తెలిపింది. దానిపై శ్రీ బాలమురళయ్య, మరో ఐదుగురు పిటిషన్లు రిట్ దరఖాస్తును న్యాయమూర్తి పి. చెన్నకేశవ రెడ్డి పరిశీలనకు స్వీకరిస్తూ, వారి రిక్రూట్ మెంట్ చేయరాదని ఆదేశించారు. తర్వాత ప్రభుత్వం అప్పీలు చేసింది.

ఆ అప్పీలును న్యాయమూర్తులు శ్రీ నిమ్మద్ లాల్, శ్రీ ఎ. గంగాధరరావు కొట్టివేస్తూ, రిజర్వేషన్ల ఖాళీలను తర్వాతి రిక్రూట్ మెంట్లలో ఒక కాలపరిమితి లేకుండా అదనంగా కేటాయిస్తూ పోవడం అనేది 1967 ఆగస్టు 3 నాటి ఉత్తర్వు చెల్లదని అన్నారు. ఆ తరగతులకు ఇన్నాళ్ళు జరిగిన అన్యాయాలను దొడ్డి దారి పెంట పరిష్కరించబూనడం వల్ల ఇతరుల న్యాయబద్ధమైన హక్కులకు భంగం కలుగుతుందని ఇది రాజ్యాంగంలోని 16 (1) (2)వ నిబంధనకు విరుద్ధమని వాదు వ్యక్తం చేశారు.

రాజ్యాంగంలోని 12వ నిబంధనలో పేర్కొన్న "ప్రభుత్వం" అనే మాట పరిధిలోకి కోర్టులు కూడా వస్తాయి గనుక 46వ నిబంధన ప్రకారం అవి ఆదేశిక సూత్రాలకు కట్టుబడి షెడ్యూల్డు తెగల ప్రయోజనాలను కాపాడాలన్న అడ్వొకేట్ జనరల్ వాదనను న్యాయమూర్తులు తిరస్కరిస్తూ, ఆపమంజసమైన ఉత్తర్వులను చెల్లుబాటు చేయనవసరంలేదని అన్నారు.

లోగడ న్యాయమూర్తి శ్రీ పి. చిన్నపరెడ్డికూడా ఈ ఉత్తర్వును కొట్టివేస్తూ రిజర్వేషన్లు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరమే పరిమితం కావాలని, అట్లాకాక వాటిని తదుపరి రిక్రూట్ మెంట్లలో అనంగా కేటాయించడంవల్ల ఉద్యోగాలన్నీ ఒకరికే లభించే ఎరివేతి ఏర్పడటం పరిక్కాదని అన్నారు.

హిందీయేతర ప్రాంతాలవారికి స్కాలర్‌షిప్‌లు

న్యూఢిల్లీ, జూలై 27

హిందీ మాట్లాడని ప్రాంతాలలో హిందీలో మెట్రిక్ అనంతర విద్యాధ్యయనం నిమిత్తం విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన పథకం ఇక ముందుకూడా కొనసాగిందాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. హిందీ మాట్లాడని ప్రాంతాలకి చెందియుండి హిందీ మాతృభాషకాని, 1975తర్వాత కళ్ళ విద్యాలయం లేదా బోర్డువిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మాత్రమే ఈ స్కాలర్‌షిప్పులు మంజూరు చేస్తారు.

1976-77వ సంవత్సరంలో ఇలా 2500 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తారు. ఇందులో 454 స్కాలర్‌షిప్పులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థులకు ఇస్తారు.

ఉస్మానియాలో బాట్ పేషెంట్ భవనం

హైదరాబాద్, జూలై 27

ఉస్మానియా ఆస్పత్రి వజ్రోత్సవాల సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో నిర్మిస్తున్న బాట్ పేషెంట్ భవనానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శనివారం 31వ తేదీ ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన చేస్తారు. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు అధ్యక్షత వహిస్తారు.

వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ దినోత్సవం

కోదూరు, జూలై 27

బ్యాంకులను జాతీయీకరణ వార్షికోత్సవం సందర్భంగా సిండికేట్ బ్యాంక్ కోదూరు, పుట్టంపేట శాఖల సంయుక్త ఆధ్వర్యాన కోదూరులో జరిగిన సభలో రాజంపేట్ అసిస్టెంట్ కలక్టరు కమారి జానకి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఋణ సౌకర్యాలేగాక వ్యవసాయం, పరిశ్రమలలో సాంకేతిక సహాయం అందజేస్తున్న సిండికేట్ బ్యాంక్ సేవలను ప్రస్తుతించారు.

బ్యాంకు సాంకేతిక నిపుణులతో పల్లెటూరి సందర్శనం ఏర్పరచుకొని అధునిక పద్ధతులలో వ్యవసాయం చేయటానికి వారి సేవలను ఉపయోగించుకొనవలసిందిగా రైతులకు అమె సలహా ఇచ్చారు.

కోదూరులో సిండికేట్ బ్యాంకు ఏర్పాటు చేసిన వ్యవసాయ సమాచార కేంద్రానికి కుమారి జానకి కృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. పార్థసారథి బ్యాంకుల జాతీయీకరణను గూర్చి మాట్లాడారు.

సిండికేట్ బ్యాంక్ కోదూరుశాఖ మేనేజరు శ్రీ కె. ఎ. రహీం సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. ఎం. కర్త వందనసమర్పణ చేశారు.

కృష్ణా గుంటూరు జిల్లాలలో గవర్నర్ పర్యటన రద్దు

హైదరాబాద్, జూలై 27

రాష్ట్ర గవర్నరు కృష్ణా, గుంటూరు జిల్లాలలో జూలై 28 నుండి 31 వరకు చేయవలసిన పర్యటన కార్యక్రమం రద్దు చేశారు.

తెనాలి రైతులకు రుణాల మంజూరీ

తెనాలి, జూలై 27 (సమాచార్)

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పుత్తుంబాక శ్రీరాములు అధ్యక్షతన గతవారం బ్యాంక్ మేనేజింగ్ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో శ్రీ శ్రీరాములు తెనాలి రేపల్లె తాలూకా రైతులకు మధ్యకాలిక రుణాల క్రింద ఇవ్వడానికి ఎనిమిదిలక్షల రూపాయలు మంజూరుచేశారు.

త్వరలో ఇక్కడి నెలకొల్పనున్న అన్నపూర్ణా సహకార చక్కెర ఫ్యాక్టరీ నాటాదనం నుండి ఈ రుణాలను మంజూరు చేశారు. రైతులు ఐదు సంవత్సరాలలో సమాన వాయిదాలపై ఈ రుణాలను తిరిగి చెల్లించే పద్ధతిన ఇస్తారు. ప్రతిరైతుకు ఎకరానికి వెయ్యిరూపాయల నుండి మూడువేల రూపాయలవరకు ఈ రుణాలు ఇస్తారు. ఈ ఫ్యాక్టరికి ఇరవై ఐదు మైళ్ళ ప్రాంతంలోగల సహకార సంఘాల పద్దులకు ఈ రుణాలు ఇస్తారు.

ఈ ఖరీఫ్ పండుకాలంలో రైతులకు స్వల్పకాలిక రుణాలక్రింద ఇవ్వడానికై ఈ బ్యాంక్ అడుకోట్ల నలభై లక్షలరూపాయలు మంజూరు చేసినదని శ్రీశ్రీరాములు తెలియ చేశారు.

కట్నం పిశాచానికి మరో యువతి బలి

సురేంద్రనగర్, జూలై 27 (సమాచార్)

పుట్టింటివుండి వరకట్నంతీసుకు రాలేదన్న మిషతో ఒక అత్తగారు తన కొడలిని రాచిరంపాన పెట్టి అగ్నికాహుతి చేసిన మొన్నటి సంఘటన ఇంకా మాసి మాయకుండానే తిరిగి ఆదేకట్నపు పిశాచికి మరో యువతి బలిపుతూ ఇలా పోయిన సంఘటన తెలియవచ్చింది.

ఇక్కడికు సమీపాన గల వాధ్వాన్ నగరంలో ఈ సంఘటన గత శుక్రవారం జరిగింది. పుట్టింటి నుండి కట్నం రూపంలో ఇచ్చిన వస్తువులను తేలేదని 25 సంవత్సరాల వయస్సుగల ఈ యువతిని అత్తమామలు, భర్త కలసి సజీవంగా దహనం చేశారు. ఈ మధ్యే రాజస్థాన్‌లో సైన్యంలో ఉద్యోగం చేస్తున్నాడు.

ఇంధనం ఖర్చు తగ్గించినందువల్ల రైల్వేలకు అదా

న్యూఢిల్లీ, జూలై 27

రైల్వేలలో గత సంవత్సరంలో హైస్పీడ్ డీసెల్ అయిల్, బొగ్గు వాడకం విషయంలో జాగ్రత్త వహించిన కారణంగా మొత్తం మీద రూ. 5 కోట్ల 85 లక్షల మేరకు సొమ్ము ఆదా అయింది. రైల్వే మంత్రి సభ్యులు శ్రీ పి. ఎస్. కాలేనిన్న ఇక్కడి హెచ్‌కెఎల్ ఇంజనీర్ సంస్థ కాలూకు ఒక సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయం వెల్లడిచేశారు.

ఇంధనం వాడకం విషయంలో ప్రసిద్ధంలో విభిన్న దేశాల అనుభవాలు దృష్టిలో ఉంచుకోవడం జరిగిందని డీసెల్, ఆవిరి రెండు ఇంజన్ల నిర్వహణ సామర్థ్యం పెంపొందింప చెయ్యడం జరిగిందని అయన తమ ప్రసంగంలో వివరించారు. ఆయన భారత రైల్వే కేంద్రానికి అధ్యక్షులుగా కూడా ఉన్నారు.

పరిశ్రమల ఉత్పాదకశక్తి సంపూర్ణ వినియోగం

ఉపాధి అవకాశాల విస్తరణకు

ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం సూచన

న్యూఢిల్లీ, జూలై 27 (సమాచార్)

పరిశ్రమల ఉత్పాదకశక్తిని సంపూర్ణంగా వినియోగించి స్థాయిపరకు ఉపయోగించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు తగ్గకుండా చూడాలని ఈవిషయంలో తక్షణం చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

నిరుద్యోగం అనుదినం పెరుగుతున్నది కాబట్టి దీనిని అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకోవాలని ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం కేంద్రాన్ని కోరింది.

అత్యవసరపరిస్థితి ప్రకటించిన ఏడాది కాలంలో వచ్చినపరిణామాలు, ప్రధాన ఇరవై సూత్రాల పథకం కార్యక్రమం అమలు సంజయ్ గాంధీ నాలుగు సూత్రాల పథకం అమలును ఐ.ఎన్.టి.యు.సి కార్యవర్గం నిన్న సమీక్షించింది. ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు శ్రీ వి. భగవతి అధ్యక్షతన జరిగిన యీ సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. శర్మ, పునరావాసాల సహాయ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ బాల గోపాలయ్య కూడా పాల్గొన్నారు.

ఈ ప్రతిపాదికాలంలో సమ్మెలు, ప్రత్యక్ష కార్యాచరణను మానుకొని సౌహార్దం చూపినందుకు దేశంలోని కార్మిక వర్గాన్ని అభినందిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

పరిశ్రమల యాజమాన్యం, కార్మికుల మధ్య సంబంధాలను పెంచుగుపర్చి సమస్యలను పరిష్కరించడానికి నెలకొల్పిన కేంద్ర జాతీయ కనిష్ట మెషినరీ జెనిషిక త్రైపాక్షిక సంస్థల కృషి మూలంగా ఈ ఏడాది దేశంలోని పరిశ్రమలలో క్రమశిక్షణ బాగా పెరుగుతుందని ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

ఉక్కు పరిశ్రమకు 1209 కోట్లు

న్యూఢిల్లీ, జూలై 27

ఉక్కు పరిశ్రమపై బడ్జెట్ ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలలో 1209 కోట్ల పెట్టుబడి పెట్టాలని ప్లానింగ్ కమిషన్ శాస్త్రీయంగా నిర్ణయించినది.

కుక్క నాటిక ప్రదర్శన

విజయపురిహిల్, జూలై 27

విజయపురిహిల్ కాలనీ అడిటోరియంలో శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ రచించిన "కుక్క" నాటికను శ్రీనివాస్ హైదరాబాదు వారు ఇటీవల ప్రదర్శించారు. శ్రీ దేశిరాజు హనుమంతరావు నేతృత్వంలో ప్రేక్షకులకు నవ్వు పుట్టించినది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సయ్యద్ హుసేని ప్రత్యేక ఆహ్వానితునిగా విచ్చేసి నటులను అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు

న్యూఢిల్లీ, జూలై 27 (సమాచార్)

ప్రభుత్వోద్యోగాల ఖాళీలను గురించిన సమాచారాన్ని తెలియజేసే ఎంప్లాయిమెంట్ న్యూస్ పత్రిక ఇటీవల సంచికలో 2100 స్కాలర్‌షిప్‌లు, 1200 పైగా ఉద్యోగాల ఖాళీలను గురించి ప్రకటించారు.

హిందీయేతర ప్రాంతాలవారికి 2800 స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

FREE FREE
తెలుపుచ్చులు
"స్వర్ణప్రాశన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడి ఉత్పరంగిగమూడు దినములకే మార్పులను, నేలకొలది ప్రజ దీనిని గొప్పగా కొనియాడియున్నారు. ప్రచారం కొరకు ఒక సీసామందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి
BIHAR KUSTA KUTIR (A)
P.O. Katri Sarai (Gaya).
(R-5929)



చెట్లుకొట్టేపద్ధతులలో గిరిజనులకు శిక్షణ

అదిలాబాదు, జూలై 27

శాస్త్రీయమైన ఆధునిక పద్ధతుల చెట్టు కొట్టడంలో గిరిజనులకు శిక్షణనిచ్చే పథకాన్ని గిరిజనుల సమగ్రాభివృద్ధి సంస్థ ఆమోదించింది.

గిరిజనుల సమగ్రాభివృద్ధి సంస్థ సమావేశం ఈ నెల 22వ తేదీన ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.డి. అర్జా అధ్యక్షతన జరిగింది.

23 గిరిజన గ్రామాలలో కమ్యూనిటీ రేడియో సెట్లు నెలకొల్పడానికి నిధులు మంజూరు చేశారు.

గిరిజన ప్రాంతాలలో పెంకుల పరిశ్రమ, అగ్గిపెట్టెల పరిశ్రమ నెలకొల్పడానికి గల అవకాశాలను పరిశీలించి వెంటనే నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.

ఇందర్‌వెల్లి, నర్సూర్, జైనూరు గ్రామాలలో మార్కెట్ యార్డులు నెలకొల్పడానికి వెంటనే స్థలాలు పరిశీలించాలని మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను కోరారు.

హుండీకో చైర్మన్‌గా ఎస్. కె. ప్రసాద్

న్యూఢిల్లీ, జూలై 27

ప్రస్తుతం భారత ప్రభుత్వ నిర్మాణాలు, గృహనిర్మాణాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శిగా ఉన్న శ్రీ ఎస్. కె. ప్రసాద్‌ను గృహనిర్మాణ పట్టణాభివృద్ధి వ్యవహారాల సంస్థ అధ్యక్షులు, నిర్వహణ వ్యవహారాల నియంత్రణాధికారిగా నియమించారు. ఆయన త్వరలోనే తమ నూతన పదవీ స్వీకారం చేస్తారు. ఇటువంటి ఉత్తర్వులు జారీ అయ్యేదాకా ఆయన భారత ప్రభుత్వ నిర్మాణాలు, గృహనిర్మాణాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పదవీ బాధ్యతలుకూడా నిర్వహిస్తారు. ఇంతకుముందు ఈ పదవిలో శ్రీ జె. పి. డిసౌజా పని చేశారు. శ్రీ డి సౌజా ప్రస్తుతం మహారాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యేక విధులు నిర్వహించే అధికారిగా నియమితులు అయ్యారు.

మంచిర్యాల అటవీ విభాగంలో వనమహోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల అటవీ విభాగం ఆదికార్లు విన్న జైపూర్ గ్రామంలో కామగచెట్లను నాటారు. ఈ కార్యక్రమానికి అటవీశాఖ డివిజనల్ అధికారి శ్రీ టి నారాయణస్వామి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కార్యక్రమంలో ఐడిఏ ఉద్యోగులు, గ్రామీణులు అందరు దాదాపు రెండు వందల మందికి పైగా పాల్గొన్నారు సర్పంచ్ నాయకత్వంలో గ్రామస్థులు హాజరైనారు.

ఆదివారంనాడు జైపూర్‌లో 3 వేల కామగ మొక్కలు నాటారు. మొక్కలు నాటే కార్యక్రమానికి డివిజనల్ పారెస్టు ఆఫీసర్ శ్రీ టి. నారాయణస్వామి ప్రారంభోత్సవం చేశారు. హరితమలకు చెందిన జేలగట్ల పెన, చెరువు గట్టు వీధివున, జైపూర్ నుండి సర్వకుపోయే 2కిలో మీటర్ల రోడ్డు కిరువైపుల మొక్కలు నాటారు.

నల్లగొండ జిల్లాలో 672 మంది కుమ్మరులకు 5 లక్షల సహాయం

మిర్యాలగూడెం, జూలై 27

